నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 24 మే 2023



పల్లె ప్రగతి హరితహారం పనుల పరిశీలన

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని కారం తండా ఎర్రగడ్డ దాచకపల్లి గ్రామాలలో జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేశ్వరరావు పల్లె ప్రగతి హరితహారం పనులను పరిశీలించారు. గ్రామాలల్లో చేసిన పనులపై ప్రజలతో చర్చించారు హరితహారం పల్లె ప్రగతి కార్యక్రమాలు బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ఎంపీ ఓ వెంకటరెడ్డి ఎపిఓ ప్లాంటేషన్ మేనేజర్ పంచాయతీ కార్యదర్శి టెక్నికల్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



నిధులిస్తేనే నీళ్లు

- పాలమూరు నుంచి కల్వకుర్తికి నీళ్లు!
- కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన డబ్బులు 4 వేల కోట్లు
- కేంద్రం సహకరిస్తేనే లక్ష్యం చేరే అవకాశం
- రిజర్వాయర్లకు మట్టి తరలించే పనిలో కంపెనీలు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో పనులు వేగవంతం
- లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పై నిర్ణయం కరువు
- నేడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పరిశీలించనున్న సీపీఐ(ఎం) బృందం





పాలమూరు రంగారెడ్డికి కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు జాతీయ హోదా కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.ఇచ్చిన ఆమెని అమలు చేయకపోగా ప్రాజెక్టును ఆపడానికి విశ్వ ప్రయత్నాలు చేసింది. సుప్రీంకోర్టులో ప్రాజెక్టు నిర్మాణం విషయంలో సానుకూలమైన తీర్పు వచ్చినప్పటికీ నిధుల కొరత వెంటాడుతోంది. వివిధ ప్యాకేజీల కింద మే రెండోవారానికి 4000 కోట్లు బకాయి చెల్లించాల్సి ఉంది. వట్టెం కరువేన ఉదండాపూర్ రిజర్వాయర్లకు నల్ల మట్టిని తరలిస్తున్నారు. ఇంకా సాంకేతిక పరమైన పనులు జరగాలంటే నిధుల కొరతను అధిగమించాలి. అప్పుడే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పరిధిలోని చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలని సర్కారు నిర్ణయించింది. బుధవారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పరిశీలించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్, వనపర్తి,మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నారాయణపేట,నాగర్‌కర్నూల్ జిల్లాల కార్యదర్శులు ఎండీ జబ్బార్ ,ఏ.రాములు, వెంకటస్వామి,వెంకట్‌రామిరెడ్డి, వర్దం పర్వతాలు వస్తున్న సందర్భంగా ప్రత్యేక కథనం.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో వట్టెం రిజర్వాయర్ నుంచి హైలెవల్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాలకు నీళ్లివ్వాలని ప్రభుత్వం యోచిస్తుండగా.. సాంకేతిక సమస్యలు ఆటంకాన్ని కలిగిస్తున్నాయి. వట్టెం హైలెవల్ కెనాల్ నుంచి 1.50 లక్షల ఎకరాలకు నీళ్లు అందించడమే గాక కల్వకుర్తి పథకం ఆయకట్టుకు సైతం రూపకల్పన చేశారు. అందులో కల్వకుర్తి పథకం ఆయకట్టు ఉండడంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ.1500 కోట్లను ప్రతిపాదనను పంపిన అంతకుమించి చెల్లించాల్సి ఉంది.

నిధుల సమస్య.. 4వేల కోట్ల బిల్లులు పెండింగ్

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించాలని సర్కారు నిర్ణయించింది. వట్టెం రిజర్వాయర్ నుంచి హైలెవల్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాలకు నీళ్లివ్వాలని ప్రభుత్వం యోచిస్తుండగా.. ఇందులో కల్వకుర్తికి సంబంధించిన ఆయకట్టు కూడా ఉంది. ఇదిగాక లో లెవల్ కెనాల్ ద్వారా 18 వేల ఎకరాలకు నీళ్లివ్వనున్నారు. వీటికి రూ.1500 కోట్ల అంచనాతో పనులకు పరి పాలన అనుమతి కోరుతూ ఫైలు సీఎం కేసీఆర్‌కు చేరింది. కొత్త సచివాలయం నిర్మాణం అనంతరం పాల మూరుపై సీఎం కేసీఆర్ సమీక్ష చేశారు. పలు మార్పులు సూచించిన విషయం తెలిసిందే. రానున్న ఎన్నికల్లోపు పాల మూరులో కీలక రిజర్వాయర్లను పూర్తిచేసి, పంప్‌హౌసల ద్వారా నీటిని ఎత్తిపోయాలని సర్కారు యోచిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తాగునీటి అవసరాల కోసమే ప్రస్తుతం పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా పాలమూరులోని ప్రతి పంప్‌హౌసలో రెండు మోటార్లు మాత్రమే నడిపించనున్నారు.

పూర్తి కావస్తున్న రిజర్వాయర్లు

పాలమూరులో 6.40 టీఎంసీలతో చేపట్టిన నార్లాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తికావస్తున్నాయి. వచ్చే జూన్‌కల్లా మిగిలిన పనులన్నీ పూర్తిచేయాలని ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుంది. ఏదుల రిజర్వాయర్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇక వట్టెం రిజర్వాయర్‌ను మూడు ప్యాకేజీలుగా విడగొట్టారు. మూడు రీచ్‌లలో ఒకటో రీచ్ పని వందశాతం పూర్తయింది. కరివెన రిజర్వాయర్‌లో కూడా ఎర్త్ వర్క్‌ను, మూడు రీచ్‌లను మూడు ప్యాకేజీలుగా చేపట్టగా.. తొలి రీచ్‌లో 100 శాతం పనులు పూర్తికాగా మిగిలిన రెండు రీచ్‌లలోని పెండింగ్ పనులను ఈ ఆగస్టు నెలాఖరుకల్లా పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. కరివెన రిజర్వాయర్ కింద 1.51 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇక ఈ పథకంలో అత్యంత కీలకమైన ఉద్దండపూర్ రిజర్వాయర్ నుంచి 9.36 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఈ రిజర్వాయర్ పనులను డిసెంబరుకల్లా పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు.

నిధులిస్తేనే నీళ్లు

పాలమూరు ఎత్తిపోతల పథకంలో పెండింగ్ బిల్లులే పనులకు ఇబ్బందికరంగా మారాయి. ప్రస్తుతం రూ.4383 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. 27039 ఎకరాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా.. 26876 ఎకరాలు సేకరించారు. ఇంకా 163 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి నిధుల లేమి కూడా ప్రధాన కారణంగా మారింది. ప్యాకేజీ-2లో 21 ఎకరాల భూసేకరణకు రూ.1.40 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

పాలమూరు రంగారెడ్డిని త్వరితగతిన పూర్తి చేయాలి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను త్వరితగతన పూర్తి చేయాలి. మొన్నటి వరకు కోర్టుల పేరుతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పుడు కోర్టు కేసులు లేవు. పనులు పూర్తి కావాలంటే నిధుల సమస్యను అధిగమించాలి. ఇప్పటికే కోట్లలో పెండింగ్ బకాయి లున్నాయి. బడ్జెట్లో సైతం నిధులు అరకొర కేటాయించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి పనులు పూర్తి జరిగేలా చర్యలు తీసుకోవాలి.

వర్దం పర్వతాలు,
సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి

ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు చర్యలు

నవతెలంగాణ - మహమ్మదాబాద్

ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు చర్యలు చేపట్టనున్నట్లు మహమ్మదాబాద్ తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తహసీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ.ఓటరు జాబితాలో తొలగించాల్సిన పేర్లు,ఓటర్ జాబితాలో కొత్తగా పేర్లు చేర్పించడం కొరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ సిబ్బందిని,గ్రామాలలోబిఎల్ఓ లను సంప్రదించాలన్నారు. ఆయా పార్టీల ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ చంద్రశేఖర్,ఆర్ఐ యాదయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు జీ నరసింహులు, ఉప సర్పంచ్ అశోక్,వార్డ్‌నెంబర్ గుళ్ళ శ్రీనివాసులు,రవి,హరి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 బాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరయ్యారు ఈ సందర్భంగా గత 20 ఏళ్ల తర్వాత అందరూ ఒకే వేదిక పైకి కలవడం ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంతో సంతోషపడ్డారు గతంలో గురువులు చేసిన బోధనలు చూపిన మార్గము నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్ తమకు ముఖ్యమన్నారు. తమ దగ్గర చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థితికి చేరినప్పుడే వారి ఆనందానికి అవధులు లేవని కొనియాడారు. గురువులు చెప్పిన మార్గంలో నడిచిన విద్యార్థులు ఒక్కొక్కరు తమ జీవితంలో స్థిరపడిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్లలో వ్యక్తిగత జీవితాలు ఎక్కడెక్కడో స్థిరపడి నేడు అందరు కలిసి ఒక పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం చాలా సంతోషకరమని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు కేశవులు ప్రవీణ్ యాదయ్య వెంకటయ్య బాలయ్య వెంకన్న నాగమణి రాధా పలువురు పాల్గొన్నారు

పౌష్టిక ఆహారం ద్వారానే టీబీ దరిచేరదు

నవ తెలంగాణ -మిడ్జిల్

పౌష్టిక ఆహారం తీసుకుంటే టిబి వచ్చినా కూడా నయం అవుతుందని రెండు వారాలు మించి జ్వరం దగ్గు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనుప్రియ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి సబ్ సెంటర్లో వస్పుల గ్రామాల సబ్ సెంటర్లో టీబీ క్యాంపు నిర్వహించారు . టీబీ వ్యాధి అంటువ్యాధి కాబట్టి ఒకరికి నుంచి ఒకరికి వస్తుందన్నారు. టీబీ వచ్చినవారు కుటుంబానికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో , కొత్తపల్లిగ్రామ సర్పంచ్ దేవయ్య , రాము, హెల్త్ అసిస్టెంట్స్ దేవయ్య, జంగయ్య, మహేందర్ ఎల్‌టి, ,ఎండి యాసిన్ టీబీ సూపర్వైజర్ ఏఎన్ఎంలు జ్యోతి ,పారిజాత, ఆశా వర్కర్లు శిరీష కవిత ,చంద్రకళ, స్వర్ణలత, స్వప్న ,శోభరాణి ,సంతోష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎంపీపీ



నవతెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామపంచాయతీ అభివృద్ధికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించినందుకు పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఎంపీపీ సుదర్శన్‌ను, తహసీల్దార్ రాజీవ్ రెడ్డి ని, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధను , శాలువాతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డితో కలిసి మొట్టమొదటిగా మద్దతు తెలిపిందని బీఆర్ఎస్ నాయకులు ప్రజాపతిని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఇమ్రాన్, మధు కుమార్, లాలూ మాట్లాడుతూ, జేపీఎస్‌ల క్రమబద్ధీకరణకు సహకరించిన ప్రజాప్రతినిధులకు,అధికారులకు,ప్రతిపక్ష నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లాలు, నరేష్, వెంకటేష్, హర్షిధ్, ఖలీల్, రాజశ్రీ విజయలక్ష్మి, ప్రీతి, భాగ్యలక్ష్మి, శ్రీవాణి, శైలజ, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ- బాలానగర్

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని 10 రోజులపాటు మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం రెండు రోజులపాటు జిల్లా కార్యాలయంలో ముందు ధర్నా నిర్వహించారు. బాలానగర్ పంచాయితీ కార్యదర్శుల క్రమబద్ధికరణ ప్రక్రియ ప్రారంభించినందుకు గౌరవ ముఖ్యమంత్రి మంగళవారం ధన్యవాదములు తెలు పుతూ ముఖ్యమంత్రి చిత్రపటాని కి పాలభిషేకం చేశారు .అభిషేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు తిరుపతి నాయక్ ప్రధాన కార్యదర్శి ఇప్పనూరు శంకర్ పాల్గొని పాలాభిషేకం చేశారు.

ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలి

నవతెలంగాణ- హన్వాడ

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని డిప్యూటీ తహసీల్దార్ సతీష్ కుమార్‌కు మంగళవారం సర్వీస్ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి బి నాగన్న వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్నో ఏళ్లుగా కూలీలకు ఒక హక్కు కావాలని మేధావులు ఉద్యమకారులు పోరాటాలు చేసి సాధించుకున్నదే ఉపాధి హామీ చట్టం లో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్త్రీ పురుషులు వలసలు నివారించాలన్నారు.సొంత ఊరిలోనే పనులు చేసుకుని ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టంలో ఉన్న కూలీల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందన్నారు. దీనిని కాపాడుకునేందుకు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో లక్ష సంతకాల సేకరణ మరియు కూలీలతో సభలు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో స్వాతి, బాలకృష్ణయ్య ,పలువురు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ - జడ్చర్ల

మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతి భవన నిర్మాణం కోసం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణకుమార్. వల్లూరు సర్పంచు శ్రీను, నెకొండ ఆంజనేయులు, మండల అధ్యక్షుడు శేఖర్, రాజు, శంకర్,నాగయ్య,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కురువగొల్లలకు బై కానీ శ్రీనివాస్ యాదవ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు
- ఎమ్మెల్యే ఓటమి బుగులుతో కుల,మత రాజకీయాలు
- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోడిదల రాము

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



కురువ గొల్లల ఆత్మగౌరవాణి అవహేళన చేసి వారి మనోభావాలను కించపరిచిన బి.ఆర్.ఎస్ నాయకుడు బైక్ అని శ్రీనివాస్ యాదవ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కోడిదల రాము డిమాండ్ చేశాడు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోడిదల హాజరై మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఓడిపోతానన్న భయముతోటే కుల,మత రాజకీయాలు చేస్తున్నాడని,మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో కుల,మతతత్వ రాజకీయాలు చేసిన కర్ణాటకలో బిజెపికి ఏ గతి పట్టిందో అదే గతి మీకు పడుతున్నదని హెచ్చరించాడు.కల్యాణ లక్ష్మి చెకుల పంపిణీ పేరిట కురువ గొల్లలను పట్టణానికి పిలిపించి,దానిని రాజకీయ వేదిక చేసి పిసిసి ప్రెసిడెంట్ పై ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్టుగా సృష్టించి అమాయక గొల్లలపై ఉషోగలిపి రేవంత్ రెడ్డిని అనుచిత వాక్యాలు చేసి,కురువ గొల్లల ఆత్మగౌరవాణి నడిరోడ్డుపై వారికి అవమానం కలిగించిన బిఆర్ఎస్ నాయకుడు బైకానీ శ్రీనివాస్ యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించి కురువగొల్లలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు.బైకాన్ శ్రీనివాస్ యాదవ్ నువ్వెంత నీ బతికేంత నిన్న మొన్నటిదాకా యూత్ కాంగ్రెస్ లో పనిచేసి నేడు టిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీకు ఉందా?నువ్వు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి అమ్ముడుపోయి, కురువగొల్ల యాదవులను దొరల, రెడ్డిల దగ్గర తాకట్టు పెట్టాలని చూస్తున్నావ్ ఖబర్దార్,కురువగొల్ల యాదవులు చాలా చైతన్యమైన వారిని నీ మోసపూరి మాటలు నమ్మి నీతో చేతులు కలుపుతారు అనుకోవడం నీ భ్రమ అని విమర్శించారు. కర్ణాటకలో జరిగిన ఫలితాలే తెలంగాణలో కూడా జరుగుతాయని దానిని తట్టుకోలేకని కులమత రాజకీయాలు చేస్తున్నారని మీరు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు పెట్టిన మూడు,నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన భీమా వ్యక్తం చేశారు.మరొక్కసారి పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి పై కానీ, కాంగ్రెస్ ఏ ఇతర నాయకులకు పైన కానీ అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వల్లభ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్,ఇ ఎన్ టీ యు సి జిల్లా అధ్యక్షుడు తైలి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కాటమోని హరీష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తీగల దినేష్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మస్తాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు నాని గౌడ్,రాము పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ. 276 కోట్లు మంజూరు

- కేటీఆర్ కు కృతజ్ఞతలు
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మున్సిపాలిటీలు అండర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 276 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పురపాలక ,ఐటీ శాఖ మంత్రి ఈనెల 6న మహబూబ్ నగర్ జిల్లా సమీపంలోని దివిటీపల్లి వద్ద ఐటి పార్క్ ప్రారం పాటు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సందర్భంగా హైదరాబాద్ తర్వాత అతిపెద్ద అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అయిన మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో మున్సిపాలిటీకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేయాలని కోరడం జరిగిందని, తన కోరిక మేరకు అడిగిన తక్షణమే 276 కోట్ల రూపాయలను విడుదల చేసినందుకుగాను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కే .తారక రామారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని స్టేట్ చాంబర్లో ఆయన జిల్లా అధికారులతో అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి కే. చంద్రశేఖర రావు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి కి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ మంత్రిని కోరడం జరిగిందని, దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తామని చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన 276 కోట్ల రూపాయలతో పెద్ద చెరువు వద్ద 3 ఎస్ ఎఫ్ టి సి లతో పాటు,ట్రంక్ మెయిన్స్ ల నిర్మాణం చేపడ తామని, ఈ పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ తరహా లోనే మహబూబ్నగర్ ను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ పనులన్నీ సంవత్సరంలోపు పూర్తవుతాయని,ఈలోగా పెద్ద చెరువులోకి వచ్చే వర్షపు నీటిని బయటికి వెళ్లేందుకుగాను తగిన ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లను ఆదేశించారు. దీంతోపాటు, ట్యాంక్బండ్ ను సుందర పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని, శుద్ధి చేసిన నీటిని మాత్రమే పెద్ద చెరువులోకి వదిలే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ద్వారా చేపట్టిన పనులతో పాటు, జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం, ఎంబిఎస్ కళాశాల స్టేడియం నిర్మాణం, అదేవిధంగా హౌసింగ్ శాఖ ద్వారాచేపట్టిన పనులు, పట్టాల పంపిణీ తదితర కార్యక్రమాలన్నిటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఉదండపూర్ రిజర్వాయర్ నుండి పెద్ద చెరువులోకి నీటిని నింపే లా చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, అదే విధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందిస్తామని ఇందుకుగాను అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి కోరారు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్డిఓ అనిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ కేసీ నరసింహులు, హుడా చైర్మన్ గంజి వెంకన్న, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు నరేందర్ రెడ్డి ,సుబ్రమణ్యం ,స్వామి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

కొనసాగుతున్న వీవో ఏలా సమ్మె



మహబూబ్ నగర్ : తెలంగాణ ఐకెపి వీవోఏ ల 37 రోజుల సమ్మెకు మద్దతుగా సి డబ్ల్యూ సి హమాలీ గోదాం యూని యన్ ఆధ్వర్యంలో ఐకెపి వివో ఏ ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని వారి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరుతూ మంగళవారం బోయపల్లి గేటు దగ్గర నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి, సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ ,సిడబ్ల్యూ సి గోదాం హమాలి నాయకులు కృష్ణయ్య, రాజు, శేఖర్,భీమయ్య, శంకర్,శ్రీనివాస్, చెన్నయ్య పాల్గొన్నారు.

జహంగీర్ పీర్ ఐటిఐకి పూర్వ వైభవం

మహబూబ్ నగర్ : ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన జహంగీర్ పీర్ ఐటిఐకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తమ వంతు సహకారం అందిస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జహంగీర్ పీర్ ఐటిఐలో చదువుకున్న విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హాజీ గఫార్ పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న జహంగీర్ పీర్ ఐటిఐ కార్యాలయంలో... జహంగీర్ పీర్ ఐటిఐ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధ్యక్షుడిగా సయ్యద్ అబ్దుల్ ఖాదర్ షా, ఉపాధ్యక్షుడిగా సల్మాన్, కార్యదర్శిగా అబ్దుల్ ముక్తధీర్, కోశాధికారిగా ఇమ్రాన్, సహా సభ్యులు సత్తార్, జాకీర్ ఖాన్, అచార్ ముక్సాద్, సయ్యద్ అలీ అలియాస్ బాబా, సాదిక్, ముష్రత్... చేత మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వక్ఫ్ బోర్డ్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చేయూత

మహబూబ్ నగర్ : రాష్ట్రంలో పేద బ్రాహ్మణులకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అన్ని విధాలుగా చేయూత అందిస్తున్నట్లు పరిషత్ డైరెక్టర్ జ్యోషి గోపాలశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని వాసవీ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బ్రాహ్మణుల స్థితిగతులు చూసి చలించిన సీఎం కేసీఆర్ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంక్షేమ పరిషత్ ద్వారా 6800 మంది నిరుపేద బ్రాహ్మణులకు సహకారం అందించినట్లు తెలిపారు. 720 మంది బ్రాహ్మణ విద్యార్థులకు విదేశి చదువుల కోసం రూ.20లక్షల ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. ఈనెల 31న హైదరాబాద్లోని బోపన్ పల్లిలో 6 ఎకరాల్లో రూ. 12 కోట్ల నిధులతో ఆధునాతనమైన బ్రాహ్మణ సదనం (బ్రాహ్మణ భవన్) నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు గొండ్యాల రాఘవేంద్ర శర్మ, తోటపల్లి శ్రీకాంత్ శర్మ, రాజ్ కుమార్. సంతోషాచార్యులు , దత్త ప్రసాద్ పాల్గొన్నారు.

వరి ధాన్యాంపై అధికారుల సర్వే

- తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టరును పంపి సర్వే చేస్తున్న వైనం
- కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం లైన్లో లారీలు
- లారీలు లోడ్ చేస్తున్న హమాలీలు.
- నవ తెలంగాణ వార్తకు స్పందన



స్పందన

నవతెలంగాణ - బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు రబీ సీజన్లో పండించిన వరి ధాన్యాలు ఎండకు ఎండుతూ .వానకు తడుస్తూ కల్లాల వద్దనే ఉండిపోవటంతో సోమవారం హమాలీల పైన నవ తెలంగాణ ప్రతిక సోమవారం వార్త ప్రచురించింది. మంగళవారం స్పందించిన తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టరును పంపి సర్వే నిర్వహించారు. లారీలు రానిచోట వరి ధాన్యాన్ని సంచులు తడవకుండా నిల్వ చేయాలని సూచించారు.రెండు లారీలను ఉడిత్యాల పీఏసీఎస్‌కు పంపించడంతో హమాలీలు కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని లారీల్లో ఎక్కించి రైస్ మిల్లులకు పంపించారు. మిగతా వరి తూకం చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో శ్యాంసుందర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు టోకెన్ ప్రకారం నింపిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపుతూ దాన్యం తడవకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వరి ధాన్యాన్ని తడవకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

మండలంలో ఎక్కడ నింపిన వరి ధాన్యాన్ని తడవకుండా చూసేందుకు ఏపీఎంఎస్ ఐకేపీ మహిళా సంఘాలకు పలు సూచనలు సలహాలిచ్చారు. ఎక్కడ వడ్లు నాన్న వద్దని అకాల వర్షం వస్తుందేమోనని భయంతో రైతులకు సంచులు అందించారు.

తహసీల్దార్ శ్రీనివాస్



నిరుద్యోగ యువతకు ప్రభుత్వం చేయుత : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి : ప్రభుత్వ ఉద్యోగం పొందుటకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఇందు గార్డెన్ ఫంక్షన్ హాల్ లో "తెలంగాణ సామాజిక, ఆర్థిక ముఖ చిత్రం" పుస్తకాలను (90) మంత్రి చేతుల మీదుగా ఉచిత పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, శ్రద్ధతో చదివి ప్రభుత్వ కొలువులు సాధించాలని ఆయన సూచించారు. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువతకు ఈ పుస్తకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటి చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని నుషిత, మార్క్ ఫెడ్ చైర్మన్, డైరెక్టర్లు, సి.పి. ఓ. వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమం

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం మంగళవారం 9వ వార్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తమ ఇంట్లో ఉన్న పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెత్త ,పాత వస్తువులు ఈ ప్రత్యేక ఏర్పాటు చేసిన కేంద్రాలలో వేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ ఆసియా బేగం, ఆర్ .పి రేణుక,మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కంప చెట్లను తొలగింపు



నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మధ్యలో ఉన్న కంప చెట్లను పెంటకుప్పలను జెసిపి సహాయంతో తొలగించారు. పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఉన్న గుంతలను, పూడ్చి కంప చెట్లను తీసివేసి పెంట కుప్పలను తొలగించడంతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారమైందని కాలనీవాసులు పేర్కొన్నారు ఈ స్థలంలో సుందరమైన కాంప్లెక్స్ గాని, మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తే బాగు ఉంటుందని కాలనీవాసులు ఎంపీడీవో కథలప్ప, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్ దృష్టికి కాలనీవాసులు డి కృష్ణయ్య, రాధాకృష్ణ వెంకటేష్ పలువురు తీసుకువచ్చారు అధికారులు సానుకూలంగా స్పందించారు అని వారు పేర్కొన్నారు

వివాహ వేడుకల్లో జూపల్లి

నవ తెలంగాణ -వీపనగండ్ల



మండల కేంద్రంలోని ఎత్తం, కృష్ణయ్య చిట్టెమ్మల కుమారుడు వినోద్ వివాహ వేడుకలకు చాకలి ఆంజనేయు డు అలివేల దంపతుల కూతురు మంజుల పతనం కార్యక్రమానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు వీరి వెంట గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ మంత్రి పల్లి ముఖ్య అనుచరులు ఎస్, రవీందర్ రెడ్డి, గోపి మహేష్ నాయుడు, గుమ్మడం సత్తన్న మధుగని శివ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కరపత్రం విడుదల



నవ తెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో మంగళవారం వికాస్ జూనియర్ కళాశాల యందు రాజీవ్ క్విజ్ కరపత్రాన్ని పార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తి మేల్కొల్పే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ యూత్ పోటీలు జూన్ 18, 2023న నిర్వహించబడునని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అధికార ప్రతినిధి కే. నాగరాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఆయుబ్ ఖాన్,యువజన సంఘం నాయకులు తులసిరాజు ,మెకానిక్ షబ్బీర్, జహీర్, కళాశాల నిర్వాహకులు దైవదినం ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వీఓఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

నవతెలంగాణ కొత్తకోట

వీఓఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని వివోఏ ల సంఘం అధ్యక్షుడు నర్సింహ అన్నారు. మంగళవారం వీవోఏ ల సమ్మెలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం విఓఏ పై నిర్లక్ష్య వైఖరి విడనాడి విఓఏ ల సమస్యలను త్వరగా పరిష్కరించాలను నెర వేర్చాలని కోరారు. లేనియెడల త్వరలో సెర్ప్ ఆఫీసును కూడా ముట్టడ స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, శ్రీలత, నీరజా, శిరీష, రాము, శారద, పల్లవి, శ్రీవాణి, అంజనమ్మ, నందిని, మాన్సురు, శివ కుమార్ పాల్గొన్నారు.

పల్లె దవాఖానాలను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్లను ఆదేశించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవ తెలంగాణ- వనపర్తి

జిల్లాలకు మంజూరు చేసిన పల్లె దావఖాన, సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి కె.సి.ఆర్. న్యూట్రిషన్ కిట్, పల్లె దావఖాన, కంటి వెలుగు సి.పి.ఆర్ ట్రైనింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలకు అవసరమైన పల్లె దావఖాన, సబ్ సెంటర్ల నూతన భవనాల నిర్మాణాలకు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. వాటికి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంపై మాట్లాడుతూ జూన్ రెండవ తేదీ నుండి జరగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఒక రోజు హెల్త్ డే కు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు కే.సి.ఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయని 24 జిల్లాల్లో హెల్త్ డే రోజున గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే 9 జిల్లాలను ఎంపిక చేసి, వాటిలో కేసీఆర్ న్యూట్రిషన్



కిట్ల పంపిణీ చేపట్టినట్లు మంత్రి వివరించారు. మిగిలిన 24 జిల్లాలలో దశాబ్ది ఉత్సవాలలో పంపిణీ కార్యక్రమం ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. 24 జిల్లాలలో ఉన్న గర్భిణీలకు సరిపడినంత కె.సి.ఆర్. న్యూట్రిషన్ కిట్లు వచ్చాయా లేదా అనేది పరిశీలించాలని ఆయన ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమంపై వివరిస్తూ ఇప్పటికే జిల్లాలలో కొన్ని కంటి వైద్య బృందాలు తమ లక్ష్యాలను పూర్తి చేసుకోవడం జరిగిందని, లక్ష్యాలను పూర్తి చేసిన బృందాల నుండి ఆప్తాల్మలిజిస్ట్ లు మినహా, మిగిలిన సిబ్బంది తమ తమ రెగ్యులర్ విధులకు హాజరయ్యే విధంగా చూడాలని ఆయన సూచించారు. కంటి వైద్య నిపుణులు మాత్రం మిగిలిపోయిన లక్ష్యాలను మిగతా టీమ్ లతో కలిసి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు ఆర్‌బిఎస్.కె. సెంటర్లను తరచుగా సందర్శిస్తూ, వాటి పనితీరు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సిపిఆర్ శిక్షణ ఇంకా ఎక్కడైనా ఇవ్వనట్లయితే శిక్షణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. రాబోయే 15 రోజులు ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని ప్రజలకు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు షెడ్ లను ఏర్పాటు చేయాలని, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాకు (59) హెల్త్ సెంటర్లకు గాను, (38) పల్లె దవాఖానా సబ్ సెంటర్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. వాటి నిర్మాణ పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రవి శంకర్, ఎ.ఓ. డా.సాయినాథ్, మునిసిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, ఎం.సిహెచ్. సూపరింటెండెంట్ డా. నరేంద్ర కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల సబ్సిడీలో కేంద్రం పాత్ర శూన్యం : మంత్రి



మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ- వనపర్తి

ఎరువుల సబ్సిడీలు అందించడంలో కేంద్రం పాత్ర శూన్యమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందూ గార్డెన్ లో విశ్వ ఆగ్రోస్ మార్క్ ఫెడ్ గోల్డ్ సేంద్రీయ ఎరువులను మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నాతో కలిసి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎరువుల సబ్సిడీపై కిషన్ రెడ్డి మాటలు అమాయకంగా, హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు. ఈ సబ్సిడీ ని కేంద్రం ప్రత్యేకంగా భరించదని.. రాష్ట్రాల ఆదాయం మీదనే కేంద్రం మనుగడ సాగిస్తున్నదని ఆయన చెప్పారు. కేంద్రానికి ప్రత్యేక కరెన్సీ లేదు, ప్రత్యేక ఆదాయ మార్గాలు లేవన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్రమోడీలు భరించి ఎరువుల సబ్సిడీ ఇస్తున్నట్లు కిషన్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దేశంలో హరిత విప్లవం మొదలయినప్పటి నుండి ఎరువులు సబ్సిడీ మీద ఇస్తున్నారని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ఎరువుల సబ్సిడీ తగ్గించి కోత విధిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన విఫల పథకం అన్నారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా ఫసల్ భీమా అమలు చేయడం లేదని, దీనికి తెలంగాణ బీజేపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు. ప్రీమియం వసూలు ఎక్కువ ఇచ్చే పరిహారం తక్కువ అని మంత్రి చెప్పారు. తెలంగాణలో రైతులకు ఉపయోగపడే పంటల భీమా పథకం తేవాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వరుసగా నాలుగేళ్లు సగటున ఏడాదికి రూ.600 కోట్లు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కోసం కట్టామని గుర్తు చేశారు. రూ.2400 కోట్లు భీమా కంపెనీలకు కడితే పరిహారంగా రైతులకు వచ్చింది కేవలం రూ.1800 కోట్లు మాత్రమేనని చెప్పారు. నాలుగేళ్లలో ఒక్క తెలంగాణ రూ.600 కోట్లు నష్టపోయిందని, ఈ పథకం కేవలం భీమా కంపెనీలకు మేలు చేసేది మాత్రమేనని చెప్పారు. భూమిని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రైతాంగ శ్రేయస్సు సర్కారు లక్ష్యం అని గుర్తు చేశారు. యాసంగి వరి సాగు సీజన్ నెల రోజులు ముందుకు జరగాలని, వ్యవసాయ అధికారులు రైతులకు బలంగా చెప్పి చైతన్యం చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేమని, అకాలవర్షాలు, వడగండ్ల వానలు రాకముందే పంటకాలం పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. ప్రతి రైతు తమ పొలాలకు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. నిపుణులు, శాస్త్రవేత్తల సూచనలు అనుగుణంగా ఎరువులు, రసాయనాలు వాడి పంట పెట్టుబడులు తగ్గించుకోవాలని మంత్రి సూచించారు. రైతు మనసుపెట్టి పనిచేస్తే ఆయనకు మించిన శాస్త్రవేత్త ప్రపంచంలో లేడన్నారు. వ్యవసాయ అనుకూల విధానాలతో రైతు ఆదాయం, రాష్ట్ర ఆదాయం పెంచి దేశాభివృద్ధి కి దోహద పడాలని తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మంత్రి చెప్పారు. దురదృష్టవశాత్తు కేంద్రంలోని ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో ముందుకు సాగుతున్న దన్నారు. పంటల సాగు విధానం ప్రస్తుత పద్ధతుల ప్రకారం కొనసాగితే వందేళ్ల తర్వాత ఈ భూమి మీద ఒక్క పంట కూడా పండదన్నారు. పంటలన్నీ విషతుల్యమవు తున్నాయని, ప్రజలంతా అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. దేశంలో సగటున ఏడాదికి ఒకరు 6 కిలోలు మాంసం తింటుంటే .. తెలంగాణలో 24 కిలోలు తింటున్నారన్నారు. కేసీఆర్ తెలంగాణలో సాగునీటితో పాటు చెరువులలో ఉచితంగా చేప పిల్లలు, సబ్సిడీపై గొర్రెపిల్లలు, రైతులకు పంట పెట్టుబడి, పంటల కొనుగోళ్లు వందశాతం చేపడుతున్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కోసం ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు సిద్ధం చేస్తున్నదన్నారు. భవిష్యత్ లో తెలంగాణలో 40 వరకు ఆయిల్ పామ్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని మంత్రి చెప్పారు. రసాయనిక ఎరువులు తగ్గించి రైతులు సేంద్రియ ఎరువులు ఉపయోగించాలని మంత్రి అన్నదాతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ సభ్యులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాల్వ నిర్మాణం పనుల పరిశీలన

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని వాసవి కాలనీ నందు గత కొన్ని రోజుల క్రితం వచ్చిన అకస్మాత్ వర్షానికి నీరు నిల్చింది. నీటిని తరలించే కార్యక్రమంలో భాగంగా కాలువలను ఏర్పాటు నిమిత్తం భవిష్యత్తు వర్షాకాలంలో వర్షం నీరు వెళ్లేందుకుగాను కాల్వల నిర్మాణ ప్రక్రియను మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంచిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -రేవల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసులు రెగ్యులర్ చేస్తూ సీఎం కేసీఆర్ గారు తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు. రేవల్లి మండల కేంద్రంలో జూనియర్ పంచా యతీ కార్యదర్శులు కేసీఆర్, మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టీ పరుశురాం, రేవెల్లి మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



బాల్యవివాహాలను నివారించాలి

- జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు

నవతెలంగాణ- వనపర్తి

బాల్య వివాహాలను అడ్డుకొని నివారించాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు ప్రజలకు గుర్తించారు. పానుగల్ మండలంలోని జమ్మపూర్ గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ బలోపేత సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు మాట్లాడుతూ 18 ఏళ్లలోపు ఉన్న బాలబాలికల రక్షణ కోసం, వారు స్నేహపూర్వక, సురక్షితమైన వాతావరణంలో పెరగడం కోసం ప్రతి గ్రామంలో బాలల సంరక్షణ కమిటీ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా బాలలందరూ బడికి వెళ్లేలా బాల కార్మికులు లేకుండా బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూడాలన్నారు. గ్రామంలో పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ కమిటీ వెంటనే స్పందించి దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. అవసరమైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. స్థానికంగా ఉన్న పరిస్థితుల గురించి బాలలకు ఎదురయ్యే ప్రమాదాల గురించి అక్కడ జీవించే స్థానికులకే ఎక్కువగా అవగా హన ఉంటుందన్నారు. పిల్లలపై వేధింపులు జరిగిన అత్యాచారాలు చోటుచేసుకున్న పోలీసుల కన్నా ముందుగా తెలుసు కోగలిగేది స్థానికులే వేధింపులు జరిగే ప్రాంతాలను, వేధింపులకు పాల్పడగలిగే వ్యక్తులను, ముందు గుర్తించి వారి నుంచి పిల్లలను రక్షించగలిగేది కూడా స్థానికులే కాబట్టి స్థానికులు సంఘటితంగా కమిటీ ద్వారా పిల్లల కోసం పనిచేయగలరు అని సూచించారు.



బాల్య వివాహ నిషేధ చట్టం-2006, ఫోక్సో చట్టం-2012 , చట్టబద్ద దత్తత ప్రక్రియ గురించి వివరించారు. అలాగే వేసవి కాలం అయినందున బావుల్లో పిల్లలు ఈతకోసం వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోతున్నారన్నారు. కావున పిల్లలపైన ప్రత్యేక దృష్టితో తల్లిదండ్రులు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మమ్మ,సూపర్వైజర్ షాహిన్ బేగం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ఔట్ రీచ్ వర్కర్ ఎం నరేందర్, పంచాయతీ సెక్రెటరీ జయరములు, పోలీస్ అధికారులు సిహెచ్ రామ చంద్రయ్య, సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, ఎస్ హెచ్ జి మెంబర్స్, గ్రామ పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదు

వీపనగండ్ల : మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో పానగల్ సింగిల్ విండో, వీపనగండ్ల ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కేంద్రాల్లో రైతుల ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్వాహకులు నిర్లక్ష్యం తగదు అని మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి అన్నారు. విలేకరులతో మాట్లాడారు గ్రామంలో కొంతమంది రైతులవి 10, 15 రోజులైన, మాచర్ వచ్చిన వడ్లను కొనుగోలు చేయకుండా కొంతమంది రైతుల వి అధికార పార్టీ వాళ్ల వి, వరి కోసిన ఒకటి, రెండు రోజుల్లోనే వారివి, మ్యాచ్ రాకుండా కాంటాక్ట్ చేయడం జరుగుతుందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు తావిస్తున్న నిర్వాహకులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తీసుకొచ్చిన రైతులకు టోకెన్లు ఇచ్చి మాచర్ వచ్చినట్లుగా ఉన్న వారి రైతుల కాంటాక్ట్ చేయాలని తెలిపారు. లేకుంటే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు

విద్యుత్ షాక్ తో కాడెద్దు మృత్యువాత

మిడ్జిల్ : విద్యుత్ షాక్ తో కాడెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని మున్నూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని మున్ననూర్ గ్రామానికి చెందిన పేద ఆంజనేయులు అనే రైతు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కాడెద్దులు నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతు విద్యుత్ షాక్తో కాడెద్దు మృతి చెందడంతో కన్నీరు మున్నీరయ్యాడు, కాడెద్దు విలువ దాదాపు 80,000 రూపాయల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వపరంగా రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచి జంగయ్య గ్రామస్తులు కోరుతున్నారు.

విపక్ష కౌన్సిలర్లు వార్డులపై వివక్ష తగదు

- వార్డు కౌన్సిలర్ విజయ రాములు



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో సీసీ రోడ్డు మంజూరు ,పనుల పూర్తి విషయంలో విపక్ష కౌన్సిలర్లు ఉన్న వార్డుల పట్ల అధికార పార్టీ వారు,అధికారులు వివక్ష చూపుతున్నారని అమరచింత మూడో వార్డు కౌన్సిలర్ సిపిఐ జిల్లా కార్యవర్గ కార్యదర్శి విజయరాములు విమర్శించారు. మంగళ వారం తన వార్డులో సీసీ రోడ్లను పనులను సిపిఐ నాయకులతో కలిసి పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అధికార పార్టీ కౌన్సిలర్లు వార్డుకు 1000 మీటర్లు సీసీ రోడ్లు మంజూరు చేస్తే ,విపక్ష కౌన్సిలర్లకు రెండు, మూడు ,నాలుగు ,వార్డుల కలిపి 1000 మీటర్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు .విపక్ష పార్టీ వార్డులు మంజూరు చేసిన పనులను ఏ ప్రదేశంలో కూడా రోడ్డు వేయాలో స్పష్టత లేదని అన్నారు. విపక్ష కౌన్సిలర్ల మధ్య తగాదా పెట్టాలన్నది అధికార పార్టీ దురుద్దేశం అనే విమర్శించారు. మూడో వార్డులు తనకు తెలియకుండా డీఈ ,కాంట్రాక్టర్ అధికార పార్టీ వారు కలిసి రోడ్డు వేస్తామని చదును చేశారని ఈరోజు వరకు పది రోజులైనా పని మొదలుపెట్టలేదని విమర్శించారు ,పైగా కౌన్సిలర్ పనిచేయడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు .కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా తమ ఇష్టాను సారంగా పని చేస్తామంటున్నారు, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలు దీని గమనించాలని అన్నారు .తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మూడో వార్డులు పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్, డీఈ ,మున్సిపల్ కమిషనర్లు కోరారు .పనులు ప్రారంభించకుంటే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్రహం, భాస్కర్ ,ఎం.డి. కుతుబ్,ఎర్రన్న పాల్గొన్నారు.

నూతన ఎస్సైకి సన్మానం



కోడేరు: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి ఆదేశాలమేరకు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శేఖర్ రెడ్డిని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ స్కూల్ చైర్మన్ మేడిమాకుల శేఖర్, నాల్గో వార్డ్‌నెంబర్ బాలస్వామి, పోడేండ్ల కురుమయ్య, మల్లయ్య, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రాజు, వడ్డే ఆనంద్, కన్నయ్య, వడ్డే ఈశ్వర్, రాముడు, శివ, అంజి, గోపాల్, రమేష్, స్వామి, ధర్మేష్, మల్లేష్ ధర్మయ్య, నరసింహ, స్వామి, శివ పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలకు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ- కందనూలు

2023-24 విద్యా సంవత్సరానికి గాను కార్పొరేట్ కళాశాలలలో ఇంటర్మీడియట్ చదువుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రామ్‌లాల్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. మార్చిం 2023 సంవత్సరంలో పదోతరగతిలో 7.0 జీపీఏ ఆపై సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు 23 నుంచి జూన్ 3 వరకు ఆన్‌లైన్‌లో ఈ-పాస్ వెబ్ సైట్‌లో (website: epass. cgg. gov.in) దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, తెలంగాణ రెసిడెన్షియల్, బెస్ట్ అవలేబుల్ స్కూల్స్, నవోదయ పాఠశాలలు, తెలంగాణ ఆదర్శ పాఠశాలలలో చదివిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు. ఎంపికైన పాఠశాలల విద్యార్థులు జూన్ 9 నుంచి దరఖాస్తు ప్రతి (హార్డ్ కాపీ)తోపాటు ఒరిజినల్ మేమో, కులం (మీ సేవ), ఆదాయం రెసిడెన్స్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు సంబంధిత బోనఫైడు, సంక్షే మ హాస్టల్ బోనఫైడు (ప్రభుత్వ వసతి గృహంలో ఉన్న విద్యార్థులైతేనే) ఒకజత జిరాక్స్ కాపీలతో సంబంధిత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో సమర్పించాలని, వివరాలకు 08540-295566 నంబరుకు సంప్రదించాలన్నారు.

వీవోఏలకు మాజీ సర్పంచ్ విరాళం..



నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ లో గత కొన్ని రోజులుగా ఐకేపీ, వీవోఏలు తమ డిమాండ్ల సాధనకు కోసం సమ్మె చేస్తున్న కార్మికులకు మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్ రూ. 5వేలు ఆర్థిక సహాయంగా విరాళం అందజేశారు. ప్రభుత్వం వెంటనే వీవోఏల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

బైకానీ శ్రీనివాస్ యాదవ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోడిదల రాము

నవ తెలంగాణ- కందనూలు

కుర్వ, గొల్లల ఆత్మగౌరవాన్ని అవహేళన చేసి వారి మనోభావాలను కించపరిచిన బీఆర్ఎస్ నాయకుడు బైకానీ శ్రీనివాస్ యాదవ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోడిదల రాము డిమాండ్ చేశాడు. మంగళవారం జిల్లా కేంద్రంలోనీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఓడిపోతానన్న భయంతోనే కుల, మత రాజకీయాలు చేస్తున్నాడని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో కుల, మతతత్వ రాజకీయాలు చేసిన కర్ణాటకలో బీజేపీకి, ఏ గతిపట్టిందో అదేగతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వల్లభరెడ్డి, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్, ఈఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు తైలిశ్రీనివాస్, యూత్‌కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కాటమోని హరీష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, యూ త్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తీగల దినేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మస్తాన్,నాయకులు నాని గౌడ్, రాము పాల్గొన్నారు.

ఆర్టీసీ స్పెషల్ బస్సులను నడపాలని వినతి



నవతెలంగాణ- కొల్లాపూర్

బొడ్రాయి,పెద్దమ్మ పండగల సందర్భంగా ఆర్టీసీ స్పెషల్ బస్సు సర్వీసులను నడపాలని సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి జల్లాపురం సురేందర్ డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు డీఎంతో మాట్లాడుతూ.. మండలంలోని యన్మన్ బెట్లలో ఈనెల 23 -24 తేదీలలో జరుగుతున్న బుడ్రాయి పండుగ సందర్భంగా జూన్ 4, 5 తేదీలలో జరిగే పెద్దమ్మ పండగ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి తమ గ్రామానికి వచ్చే బంధువర్గానికి, ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కల్గకుండా గ్రామంలో నిర్వహించే పండగలు ఆయా తేదీలలో స్పెషల్ బస్సు సర్వీసులు నడపాలని డీఎంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎం సనుకులంగా స్పందిస్తూ ప్రజల సౌకర్యార్థం స్పెషల్‌బస్సు సర్వీసులు నడుపుతామని హామీఇచ్చారు. నాయకులు మంచాల పెద్ద వెంకటయ్య, ఎల్లేని శ్రీకాంత్‌రావు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఉప్పునుంతల: మండల పరిధిలోని పిరాట్వానిపల్లిలో మంగళవారం నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పోకల మనోహర్, గ్రామ సర్పంచ్ శివ, ఆంజనేయులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి



వంగూరు: ఇచ్చిన హామీల విషయంలో బూటకం ఆడుతున్న కేసీఆర్, మోదీలను నమ్మొద్దని, హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు అన్నారు. మంగళవారం మండలంలోని రంగాపూర్‌లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి హాజరై వారు మాట్లాడారు.. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రయత్నం చేసిన కూడా అతిత్వరలో ఎన్నికల కోడ్ పడిందని చెప్పి మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న తర్వాత తప్పకుండా డబల్ బెడ్రూంలు ఇండ్లు ఇస్తానని చెప్పడమే తప్ప, అందులో ఏ ఒక్కటి వాస్తవం లేదని ప్రజలు గమనించాలని వారు సూచించారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. సామాన్య బడుగు బలహీనవర్గాలకు చెందిన వారి పొట్ట కొట్టడానికి చూస్తున్న ప్రభుత్వాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు చింత ఆంజనేయులు, బి ఆంజనేయులు, మండల కార్యదర్శి బాలస్వామి, మండల నాయకులు శివరాములు, రాములు, అశోక్, లక్ష్మయ్య మల్లయ్య వెంకటయ్య, శ్రీనివాస్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు టీకాలు


కందనూలు: జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న భక్తులకు ఈనెల 27న ఉదయం 10 గంటల నుంచి నాగర్‌కర్నూల్‌లోని ఉయ్యాలవాడ వద్ద మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న జేఎస్ గా ర్డెన్‌లో టీకా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలి పారు. అదేరోజు కౌరమ్‌పేట మదర్స కుచెందిన ము ఫ్తి తోస్లిం అన్సారీ ద్వారా శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ టీకా శిబిరాన్ని పర్య వేక్షిస్తారని ఆయన తెలిపారు.

నవతెలంగాణ

నాగర్‌కర్నూలు

3

బుధవారం 24 మే 2023



వరిధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్

నవ తెలంగాణ- కందనూలు/బిజినేపల్లి

మండలంలోని వట్టెం గ్రామం వద్ద తుల్జా భవాని, వెంకటేశ్వర రైస్ మిల్లులను మంగళవారం అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. రైస్ మిల్లర్స్ రైతులు వద్ద నుంచి సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులకు ఏమాత్రం ఇబ్బంది కల్గించిన రైస్ మిల్లులపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన రైస్ మిల్లుల యజమానులకు తెలియజేశారు. కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైస్ మిల్లర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం రైస్ మిల్లర్ల యజమానులు రైతుల ధాన్యం నుంచి క్వింటాల్‌కు రెండు కిలోల ధాన్యం మాత్రమే అధికంగా తీసుకోవాలన్నారు. రైతులకు ఏదైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే స్థానిక అధికారులు లేకుంటే నేరుగా తనకే ఫిర్యాదు చేయాలని ఆయన తెలియజేశారు. తాళ్ల పేరుతో రైతులను ఇబ్బందులు చేయకుండా వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేయాలని ఆదేశించారు.



నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవ తెలంగాణ- కందనూలు

ఆయా జిల్లాలకు మంజూరు చేసిన పల్లె దావఖాన, సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్లను సూచించారు. మంగళవారం వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, పల్లె దవాఖాన, కంటి వెలుగు సీపీ ఆర్ ట్రైనింగ్‌లపై కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలకు అవసరమైన పల్లె దావఖాన, సబ్‌సెంటర్‌ల నూతన భవనాల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరిగిందని, వాటికి సరిపడ నిధులు సైతం అందుబాటులో ఉన్నందున నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో కేసీఆర్ న్యూ ట్రిషన్ కిట్ల పంపిణీపై సమీక్షిస్తూ జూన్ 2 నుంచి జరగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని అందులో ఒకరోజు హెల్త్ డేకు కేటాయించడం జరిగిందన్నారు. హెల్త్ డే రోజున ఇప్పటివరకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయని 24 జిల్లాల్లో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్‌కిట్లను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే 9 జిల్లాలను ఎంపిక చేసి వాటిలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన 24 జిల్లాలలో దశాబ్ది ఉత్సవాలలో పంపిణీ కార్యక్రమం ప్రారంభించా ల్సి ఉంటుందని తెలియజేశారు. ఇందుకుగాను ఈ 24జిల్లాలలో ఉన్న గర్భిణులకు సరిపడినంత కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు వచ్చాయా లేదా అనేది చూసుకోవాలని తెలియజేశారు. కంటి వెలుగుపై సమీక్షిస్తూ ఇప్పటికే జిల్లాలలో కొన్ని కంటి వైద్య బృందాలు తమ లక్ష్యాలను పూర్తి చేసుకోవడం జరిగిందని, లక్ష్యాలను పూర్తిచేసిన బృందాల నుంచి ఆప్తాల్మాలజిస్ట్‌లు, మినహా మిగిలిన సిబ్బంది తమ తమ



రెగ్యు లర్ విధులకు హాజరయ్యే విధంగా చూసుకోవాలని సూచించారు. కలెక్టర్లు ఆర్‌బీ ఎస్‌కే సెంటర్లను తరచుగా సందర్శిస్తూ వాటిని సమీక్షించాలని, పనితీరు మెరుగు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీపీఆర్ శిక్షణ ఇంకా ఎక్కడైనా ఇవ్వనట్లయితే శిక్షణ పూర్తి చేయాలని సూచించారు. రాబోయే మరో 15 రోజులు ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని ప్రజలకు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాకు నూతనంగా నిర్మించాల్సిన 107 పల్లె దవాఖానా నిర్మాణాలు ఉండగా ఇప్పుటి వరకు 11పూర్తి చేయడం జరిగిందని, మరో 19 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కొన్నింటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని వారం రోజుల్లో ప్రక్రియ పూర్తిచేసి సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్యఆరోగ్య అధికారి డా. సుధాకర్‌లాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె





నవతెలంగాణ- తెలకపల్లి

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ. 26వేలు చెల్లించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన సమ్మె దీక్షలు మంగళవారం 37వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామాజి కంగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయ బద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా నాయకులు గోపాస్ లక్ష్మణ్, వీవోఏల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: వీవోఏల నిరవధిక సమ్మెను పట్టించుకోకపోవడం, అక్రమ అరెస్టులను చేయడం ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రభుత్వం ఇలాగే నిరంకుశపాలన ప్రదర్శిస్తే నిరవధిక సమ్మెను మరింత ఉధృతం చేస్తామని మండల వీవోఏల సంఘం అధ్యక్షుడు గండు వెంకటయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం నాటికి వీవోఏలు చేస్తున్న నిరవధిక సమ్మె37వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృ తం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, జగన్, సావిత్రమ్మ, కృష్ణ, కురుమయ్య, సురేఖ, రజని, సువర్ణ, రాజు, కాశన్న, రమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యతతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఎంపీడీవో



నవ తెలంగాణ -వెల్దండ

పారిశుద్ధ్యతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని, పోతేపల్లి, లింగారెడ్డి పల్లి, చేర్యుర్, అల్లంతోటబాయి తండాలో ఎంపీడీవో శ్రీనివాసులు పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించి రోజు వారి పనులు సక్రమంగా చేయాలని సూచించారు. పారిశుద్ధ్య పనులు ప్రతి రోజూ చేయడంతో గ్రామంలో ఎలాంటి రోగాలు దరి చేరవని ఆయన సూచించారు.ఆయాగ్రామాల సర్పచులు వావిల్ల వెంకటమ్మ, రేవతి, కుమార్‌నాయక్, చంద్రమ్మ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంబరాలు

వెల్దండ: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిన సందర్భంగా మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఎంపీవో సునీత, సూపరింటెంట్ మోహన్‌లాల్ స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. సీనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రక్తహీనత నుంచి కాపాడాలి

నవతెలంగాణ -బిజినేపల్లి

రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలు, గర్భిణులను గుర్తించి సరైన సమయంలో సరైన మందులు ఇచ్చి రక్తహీనత నుంచి కాపాడాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ జిల్లా వైద్య శాఖను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం పాలెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాల యంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రక్తహీనత, పిల్లలకు టీకాలు, కంటివెలుగు 102 వాహన సేవలపై సమీక్ష నిర్వహించారు. పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలు అన్ని సక్రమంగా ఏది తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎఎన్ఎం, ఆశాలపై ఉంటుందన్నారు. ఏ ఒక్క టీకా మర్చిపోయిన ఆ పిల్లాడికి అన్యాయం చేసినవారవుతారన్నారు. అదేవిధంగా పిల్లలు, గర్భిణీలు చాలా మంది రక్త హీనతతో బాధ పడుతుంటారని, వారిని గుర్తించి సరైన వైద్యం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇచ్చి క్రమం తప్పకుండా తినిపించగలిగినప్పుడే రక్తహీనతతో కాపాడినవారవుతరని తెలిపారు. అనంతరం వ్యాక్సిన్ నిల్వ ఉంచే గదిని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సుధాకర్‌లాల్, ఇమ్యూనైజేషన్ అధికారి రవి నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాస్, ప్రోగ్రాం ఆఫీసర్ రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ జట్టుకు మొదటి బహుమతి..

వెల్దండ: సీఎం కప్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో వెల్దండ మండల జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. మండల క్రీడాకారులు సీఎం కప్ పోటీలలో పాల్గొనడమే కాకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి సాధించడం మండలానికి గర్వకారణమన్నారు. మొదటి స్థానం సాధించిన క్రీడాకారులను ఎంపీడీవో అభినందించారు.

రసాభాసగా మండల సమావేశం

నవ తెలంగాణ- వంగూరు

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం ఎంపీపీ భీమమ్మ అధ్యక్షతన రసాభాసగా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనులు చేయించి గ్రామాలల్లో బిల్లులు రాక సర్పంచులను నిలదీస్తే సమాధానం చెప్పలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ సిబ్బందితో పరిశుభ్రతపై దృష్టి ఉంచి పనులు చేయిస్తే సిబ్బందికి జీతాలు రాక వారి జీవితాలు గడవడమే దుర్భరంగా మారిందని ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా సర్పంచ్ తార మాట్లాడుతూ.. రంగాపూర్ తండాలో షార్ట్ సర్క్యూట్‌తో ఇబ్బందులు పడుతున్న విద్యుత్ అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో ఉన్న సమస్యలపై స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇండస్ట్రీ వాళ్లకు అనుగు ణంగా పని చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. జాజాలలో ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ లైన్ లేదని సర్పంచ్ భాస్కర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో రైతులు పత్తి సీడ్‌వేసి చాలా నష్టపోయారని వారికి తగిన నష్ట పరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రైతులు కల్లాలు ఏర్పర్చుకోవడంలో అవగాహన కల్పించిన వారికి కల్లాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. హాస్టల్లో సరైన మౌళిక వసతులు, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని వార్డెన్లకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు, విద్యార్థులకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.



మనఊరు-మనబడి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు సరి గ్గా పాటించకపోవడంతో నాసిరకం మెటల్ వాడటంతో నెర్రెలు వస్తున్నాయన్నా రు. ఎంపీ రాములు మాట్లాడుతూ మొదలు గైరాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అధికారులు బాధ్యతాయుతంగా సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని సూచించారు. విద్య వైద్యం మంచినీరు అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ప్రభుత్వ ఖజానాన్ని లూటీ చేయకుండా అవసరం కొద్దిగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కి లావణ్య, వైస్ ఎంపీపీ సంధ్య, మార్కెట్ చైర్మన్ విజయగౌడ్, వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కెవీఎన్ రెడ్డి, జిల్లా కో -ఆప్షన్ సభ్యులు అమీద్, సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, నారాయణరావు తాసిల్దార్ రాజునాయక్, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈవో శంకర్‌నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా షీటీం

- ఏఎస్సై విజయలక్ష్మి

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో షీ టీం బృందం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఇందులో భాగంగా షీటీం ఏఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరిగే కొద్దీ ఉపయోగంతోపాటు మహిళలపై దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఏదైనా సమస్యను ఎదుర్కొన్నట్లయితే తక్షణమే షీటీంకు సమాచారం అందించాలని తెలిపారు. షీటీంకు నంబర్ 87126 57676కు సమాచారం అందించడం ద్వారా ఆ సమస్యను వందశాతం మూడో కంటికి తెలియకుండా తక్షణమే పరిష్కరి స్తామని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు తమకేదన్న సమస్య వస్తే ధైర్యంగా ఉండాలని దానిని పరిష్కరించేవరకు షీటీం అండగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో చిన్న వయస్సుల్లోనే ప్రేమ అనే ట్రాక్‌లో పడి విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, దాంతో అటు తల్లిదండ్రులు వారి కుటుంబసభ్యులు తీవ్రంగా కృంగిపోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు చదువుపైనే ధ్యాస ఉంచాలని మంచిస్థాయికి ఎదగాలని ఏదైనా మగవారి నుంచి లైంగికంగా వేధించడం, భయపెట్టడం గాని చేస్తుంటే ధైర్యంగా షీటీంకు సమాచారం అందించి ఆ సమస్యను అంతటితోనే ముగింపు పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం అధికారి వెంకటయ్య, విద్యా ర్థులకు పలు సూచనలు చేశారు. ఈ కా ర్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమ్మర్ షాజహాన్ సుల్తానా, ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారిణి ఉమాదేవి, వనిత పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- ప్రిన్సిపాల్ విద్యారాణి



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విద్యా రాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, డిగ్రీ తర్వాత జరగ బోయే అన్ని పోటీపరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి కళాశాలలో చదివే మొదటి, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, శివ, రామకృష్ణ, నాగలింగం, డాక్టర్ సుష్మ, రాధాకుమారి, రవికు మార్, రమేష్, కృష్ణతేజ, యాదగిరి, మహేష్, పాండు, మనోజ్‌కు మార్, అధ్యా పకేతర సిబ్బంది బాలస్వామి, కురుమయ్య, అక్బర్, నాగేష్, గణేష్ పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

- ఏపీఎం బి నిరంజన్



తెలకపల్లి: వర్మీ కంపోస్ట్ శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శక్తి భవనంలో మహిళా సంఘాల సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుధవారం ఉదయం 10 గంటలకు శ్రీ శక్తి బిల్డింగ్‌లో వర్మీ కంపోస్ట్ శిక్షణకోసం ఉపాధిహామీ పథకం 2018-19 సంవత్సరంలో వంద రోజులు పని రోజులు పూర్తి చేసిన వారికి వర్మి కంపోస్టు శిక్షణ వారం రోజులు ఇవ్వబడుతుందన్నారు. శిక్షణకు వచ్చే లబ్ధిదారులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం, జబ్‌కార్డు, రేషన్ కార్డ్, పాన్ కార్డులు, జిరాక్స్‌లు రెండు పాస్పోర్ట్ సైజ్‌ఫొటోలు తీసుకొని రావాలని సూచించారు. శిక్షణ కాలంలో రోజుకి 250 రూపాయలు జాబ్ కార్డు ద్వారా వారం రోజులకు సంబంధించిన వేతనం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. సంబంధిత జేఆర్పీలు గ్రామాల్లో ఉన్న లబ్ధిదారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని సకాలంలో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఎస్బీఐ మహబూబ్నగర్ వారు శిక్షణ ఇవ్వబడుతుందని, అందరూ రేపు వచ్చి యోగభవనం, శక్తి భవ నంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంబీ నిరంజన్‌తోపాటు జేఆర్పీలు భారతమ్మ, పార్వతమ్మ, సీసీలు నర్సింహ, నిరంజన్, సుజాత, రాములు అకౌంటెంట్ శ్వేత పాల్గొన్నారు.

నల్లమల వాసికి బంగారు పతకం

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణానికి చెందిన బెక్కెం తిరుపతయ్య, మాధవిల పుత్రుడు బెక్కెం రాకేష్ ఆచార్య ఎన్ ఎన్‌జీ రంగా యూనివర్సిటీ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఎమ్మెస్సీ సోసల్, సైన్స్, అగ్రికల్చర్ కెమిస్ట్రీలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతులమీదుగా గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ నల్లమల ముద్దుబిడ్డ రాకేష్ మరెన్నో విజయాలను సాధించాలని పట్టణ ప్రజలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కోరుతూ హర్షం వ్యక్తం రాకేష్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలి

- సేవా సమితి అధ్యక్షుడు రవీందర్ రావు



నవ తెలంగాణ -వెల్దండ

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షుడు రవీందర్ రావు అన్నారు. మండలంలోని కొట్రలో మంగళవారం కరాటే మాస్టర్ నీరటి కుమార్ నిర్వహిస్తున్న వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని రవీందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మ రక్షణ, మానసిక ఉల్లాసానికి విద్యార్థులకు కరాటే ఎంతో అవసరం అన్నారు. ఉచిత కరాటే శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మాస్టర్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు గౌడ్, సభ్యులు భోగరాజు అర్జున్, విద్యార్థులు శ్రీజన్ రావు, సాయి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని నేరాలపల్లికి చెందిన మీసాల జానకి రాములు సోమవారం తన కూతుర్లకు ఈత నేర్పించాలని వెళ్లి మృతిచెందారు. మంగళవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి విషయం తెలవడంతో నేరాలపల్లిగ్రామానికి వెళ్లి మృతుడికి నివాళులర్పించి కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. మృతికి గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు పార్టీ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఎగ్జాం పెట్టే ఆలోచనలను విరమించుకోవాలి

తాడూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లకు ఎగ్జాం పెట్టి అందులో అర్హత సాధించిన వారినే కొనసాగించి మిగతా వారిని తీసేయాలన్నా ఆలోచనను విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కో-శాధికారి అశోక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 16సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్యం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశావర్కర్లపై ఇటువంటి అనాలోచిత విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమని అన్నారు. అధికారుల వేధింపులు ఆపాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, పుష్పవతి, ఇందిరా పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.1 లక్ష చెక్కు అందజేత

వెల్దండ: మండల పరిధిలోని కుందారం తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణ పనులకు హామీలో భాగంగా మొదటి విడతలో మంగళవారం గ్రామ సర్పంచ్ కవితసరేందర్, మాజీ ఎంపీటీసీ గాన్యా నాయకుల తో పాటు ఆలయ నిర్వాహకులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ. 1 లక్ష చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన దేవాలయాల నిర్మాణాలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ , తండావాసులు తదితరులు ఉన్నారు.



ఉమాహారతిని అభినందించిన కలెక్టర్



నారాయణపేట టౌన్ : యూపీఎస్సీ పరీక్షలో నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు కుమార్తె నూకల ఉమా హారతి ఆల్ ఇండియాలో మూడో ర్యాంకు సాధించింది. మంగళవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లను మర్యాదపూర్వకంగా ఆమె కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉమాహారతికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ను కలిశారు. అదనపు కలెక్టర్ పూల మొక్కను అందించి కంగ్రాట్స్ తెలిపారు.

లబ్ధిదారుల వివరాలు.. అప్లోడ్ చేయాలి : కలెక్టర్

నారాయణపేట టౌన్ : గొర్రెల పంపిణీ లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో పశు వైద్య అధికారులతో గొర్రెల పెంపకం పాల ఉత్పత్తి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేట జిల్లాలో మలి విడతా గొర్రెల పంపిణీ కార్యక్రమం కింద అర్హత కలిగిన 10817 మందికి ఇంతవరకు 5724 మంది లబ్ధిదారుల వాటా చెల్లించడం జరిగిందని ఆయా లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసి ఈ నెల 31వ తేదీలోపు సంబంధిత ధ్రువపత్రాలను సేకరించి నిర్వహించాలని అన్నారు. ప్రతి లబ్ధిదారుడి బ్యాంకు ఖాతా , కులం, ఆధార్ తదితర పత్రాలను తీసుకోవాలని అన్నారు. అప్లోడ్ చేయడానికి అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెంపొందించడానికి రైతులకు అదనపు ఆదాయం మార్గాలకు పాడి పరిశ్రమపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఇంతవరకు 810 లీటర్ల పాల సేకరణ విజయ డైరీ సేకరిస్తుందని తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్ కుమార్, సహాయ సంచాలకులు, ఎ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలి



ఊట్కూర్ : గ్రామంలో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఎంపీడీవో కాళప్ప అన్నారు. మంగళవారం మండలంలోని నిడుగుర్తి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం గ్రామంలో సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు



గట్టు : మండల కేంద్రం నుంచి మాచర్ల గ్రామాల మధ్య బీటీ రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపచెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపుల ఏపుగా ముళ్లకంప పెరుగడంతో వాహనదారులకు ఇబ్బంది కరంగా మారాయి.దీంతో ఎంపీపీ విజయ్ కుమార్ అధికారులతో మా ట్లాడి జెసీబీ సహాయంతో ముళ్లకంపను తొలగించేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మంగళవారం ముళ్లకంపను తొలగించే పనిని పర్యవేక్షించిన ఎంపీపీ పర్యవేక్షించారు. ఆయన వెంబడి బీఆర్ఎస్ నాయకులు ఆలూరు తిమ్మప్ప, ఈ మునిచంద్ర గౌడ్ తదితరులు ఉన్నారు.

దాడిని ఖండించిన బీఎస్పీ నాయకులు



ధరూర్ : అడ్వకేట్ యుగందర్‌పై భారాస గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు బండారి ఎస్. రాజు అన్నారు. మంగళవారం విలేకరులు వారు మాట్లాడుతూ..... బారాస ఆత్మీయ సమ్మేళనంలో తుంగతుర్తి ఎమ్మెల్యే జీ. కిషోర్ కుమార్ దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశనికి వెళ్తున్న యుగందర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే భూ దందాలు, ఇసుక అక్రమా, రవాణాను ప్రశ్నించినందుకు దాడి జరిగిందని తెలిపారు. భారాస ఎమ్మెల్యే, మంత్రి అక్రమలను ప్రశ్నిస్తే దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యేని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భౌతిక దాడులను బహుజన్ సమాజ్ పార్టీ సహించదని హెచ్చరించారు భౌతిక దాడులు హత్య రాజకీయాలుపాల్పడుతున్న ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యేని, దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలన్నారు. ప్రశ్నిం చే వారిపై దాడులు చేస్తే, వచ్చే ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు, అడ్వకేట్ యుగంధర్‌పై దాడిని రాష్ట్ర బార్ అసోసియేషన్ ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎల్కూర్ అనిల్‌కుమార్,నియోజకవర్గం సెక్రటరీ చింతరేవుల ముని పాల్గొన్నారు.

ప్రతి కార్మికులు హెల్త్ చెకప్ చేసుకోవాలి

ఊట్కూర్ : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రతి ఒక్కరూ హెల్త్ చెకప్ చేసుకోవాలని పెద్ద జట్రం సర్పంచ్ కతలప్ప జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్ నయం రైతు కూలి సంఘం మండల నాయకులు చిన్నప్ప అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద జెట్రం గ్రామంలో కార్మిక శాఖ వారి ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో ఇతర రంగంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డు వారికి ఉచితంగా దాదాపు 50 రకాల వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కో ఆర్డినేటర్ అబ్దుల్ నయం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం మండల అధ్యక్షులు చెన్నప్ప ,వెంకటేష్ , వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రుబెల్లా వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్



ధరూరు : మిజిల్స్, రుబెల్లా వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో మీజిల్స్, రూబెల్లా వ్యాధిపై వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన ఎలమినేషన్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 20 23 వరకు మిజల్స్ రోబెల్ల దేశంలో లేకుండా చూడటం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే 9 నుంచి 12 నెలల వరకు ఎంఆర్డోస్ ఒకటి 16 నుంచి 24 నెలల లోపు వారికి ఎం ఆర్ డోస్ 2 ప్రతి పిల్లవానికి ఇవ్వాలన్నారు. ఎక్కడైనా ఎమ్మార్ పాజిటివ్ కేసు వెలువడితే ఆ ఇంటి చుట్టూ ప్రక్కల దాదాపు 300 ఇండ్లను సర్వే చేయాలన్నారు. ప్రతి ఇంట్లో 9 నెలల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలు ఎంతమంది ఉన్నారో వారికి అడిషనల్‌గా వన్ ఎమ్మార్ డోస్ వ్యాక్సిన్, విటమిన్ ఏ ద్రావణంతాగించాలన్నారు. జ్వరం ఉన్నవారికి సిరం శాంపిల్‌ను తీసుకుని హైదరాబాద్లోని ఐపీఎం ల్యాబ్ కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఓ డాక్టర్ అజర్, డీఎంహెచ్వో డాక్టర్ శశికళ, డాక్టర్ స్రవంతి, డీడీఎం రామాంజనేయులు, డీవీఎల్ ఎం. నరేంద్ర బాబు , డీపీఓ మాధవి, జిల్లా ఏపీ డోమాలజిస్ట్ డాక్టర్ సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

తల్లీ,బిడ్డల సంరక్షణకు.. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్



- వీసీలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

ధరూరు : పుట్టబోయే బిడ్డల ఆరోగ్యం, తల్లి సంరక్షణ కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ఉపయోగ పడుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాష్ట్ర స్థాయి వైద్య శాఖ ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు. కలెక్టర్ ఛాంబర్ నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వైద్యా రోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ గర్భిణులలో అనీమియా సమస్య పరిష్కరించేందుకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేస్తుందని, మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లా లలో ఈ కార్యక్రమాన్ని అమలు చేశామని, ప్రస్తుతం మిగి లిన 24 జిల్లాలకు విస్తరిస్తున్నామన్నారు. ప్రతి గర్భిణీకి రెండుసార్లు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తామని తెలి పారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా కేసీ ఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం లాంచ్ చేయాలని అన్నారు. ప్రతిఏటా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6.84 లక్షల మంది గర్భిణీలు ఉంటారని, 2వ ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్, 3వ ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్ సమ యంలో రెండుసార్లు గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ అంది స్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 111 కేంద్రాలను గుర్తించామని, అక్కడ న్యూట్రిషన్ కిట్ల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. దీంతో అనీమియా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కేసీఆర్ కిట్‌తో రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, ఎంఎంఆర్, ఐఎంఆర్ రేట్ల నియంత్రణలో దేశంలో 3వ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. వందశాతం ఇన్స్టిట్యూషన్ డెలివరీలు జరుగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌తో మంచి ఫలితాలు వస్తాయని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా 2038 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌లను మంజూరు చేసి 422 సబ్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు వివరించారు. మరో 177 పనులు చివరి దశలో ఉన్నాయని, 610 నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో 63 సబ్ సెంటర్ భవనాలకు భూకేటాయింపులు జరగలేదని, వీటిపై కలెక్టర్‌లు శ్రద్ధ వహించి గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే భూములను ఎంపిక చేసి సబ్ సెంటర్ల కేటాయించాలన్నారు. సబ్ సెంటర్‌ల నిర్మాణం కోసం ముందస్తుగా జిల్లా ప్రజా పరిషత్‌లకు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేశామని, వారం రోజుల్లో మరో రూ.400 కోట్లు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నిధుల సమస్య లేనందున త్వరితగతిన 766 సబ్ సెంటర్ల టెండర్ల ప్రక్రియ ఫైనల్ చేసి పనులు ప్రారంభించాలన్నారు. సబ్ సెంటర్లను త్వరితగతిన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సబ్ సెంటర్ల నిర్మాణం పురోగతిపై కలెక్టర్లు తరచుగా రివ్యూ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలకు నూతనంగా మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు, బస్తీ, పల్లె దవాఖానాలు, డయాగ్నోస్టిక్ హబ్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3208 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, వీటిలో ఇప్పటికే 2995 మైల్డ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 211 పోస్టులను జిల్లా స్థాయిలో భర్తీ చేయాలని తెలిపారు. ఎం.ఎల్.హెచ్.పి కింద ఎంపిక చేసిన 1141 బీ.ఎ.ఎంఎస్ అభ్యర్థులకు 6 నెలల పాటు బ్రిడ్జ్ కోర్స్ శిక్షణ అందించాలని వీటిలో ఇప్పటివరకు 708 మంది అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేశామన్నారు. 201 మంది అభ్యర్థులకు శిక్షణ ప్రక్రియ జరుగుతుందని, కంటి వెలుగు కార్యక్రమం చివరి దశకు వచ్చినందున మిగిలిన అభ్యర్థులకు సైతం బ్రిడ్జ్ కోర్సు ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటిన్నర మందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కంటి పరీక్షలను విజయ వంతంగా నిర్వహించి నందుకు మంత్రి కలెక్టర్లు, వైద్య సిబ్బందిని అభినందించారు. రాష్ట్రంలో 1.5 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 21.4 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్, 17.08 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేసినట్లు తెలిపారు. కంటి వెలుగులో లక్ష్యాన్ని పూర్తి చేసుకున్న 737 బృందాలలోని స్టాఫ్ నర్స్‌లు, ఏఎన్ఎమ్ లు, వైద్యాధి కారులను ఆసుపత్రులలో విధులకు పంపాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆప్తామాలజిస్టులను మిగిలి ఉన్న కంటి వెలుగు బృందాలకు అటాచ్ చేసి మరింత విస్తృతంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహి ంచాలని సూచించారు. సీపీఆర్ శిక్షణ పై వైద్యాధికారులు శ్రద్ధ వహించాలని, నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు సీపీఆర్‌పై శిక్షణ నిర్వహించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ బారిన ప్రజలు పడకుండా అవసరమైన సూచనలు, సలహాలు అందజేయాలన్నారు. ఉపాధి హామీ కార్మికులు పనిచేసే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచి ంచారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మా ట్లాడుతూ కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ కోసం జాగ్ర త్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. న్యూట్రిషన్ కిట్లు అందించే పరికరాల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలిం చాలన్నారు. గర్భిణులు అధిక సమయం వేచి చూడకుండా త్వరగా జరిగేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్ నిర్మాణ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని, త్వరితగతిన టెండర్లను పిలిచి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ , పీఆర్ ఇంజినీర్ ఆంజనేయులు , సంబందిత అధికారులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య




ధరూర్ : సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం అని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఎదురుగా "సమాజ అభివృద్ధిలో యువత పాత్ర" అనే అంశంపై గద్వాల యువ చైతన్య సదస్సును యువ చైతన్య సమితి అధ్యక్ష, కార్యదర్శులు ధరూర్ రవి, బీ.ఆర్ ఇమ్మానుయేల్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్. సీనియర్ సిటిజన్ నాయకుడు మోహన్ రావు, బీఆర్ఎం సీనియర్ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణ రెడ్డి, అతికూర్ రెహమాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం అన్నారు. ఈ ప్రాంత యువత రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. యువత రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించినప్పుడే యువత చైతన్యమైనట్లుగా పేర్కొన్నారు. యువ చైతన్య సమితి అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాజకీయంగా గద్వాల తాలుకాలో బీసీలను ప్రోత్సహించేందుకు గాను గద్వాల సీటు ప్రతి రాజకీయ పార్టీ కుడా బీసీ లకే సీట్లు కేటాయించాలన్నారు.వక్తలు మాట్లాడుతూ గద్వాల రాజకీయ వ్యవస్థలో మార్పును యువత కోరుతుందని,అని రాజకీయ పార్టీలు కూడా ఆలోచించి ఈ ప్రాంత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజల అభి ప్రాయం ప్రకారం అని రాజకీయ పార్టీలు ఆలోచించి బీసీలకు టిక్కెట్లు కేటాయి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దెలబండ సర్పంచ్ చిట్టి తాన్యనాయక్, సద్దనోముపల్లి ఆంజనేయులు, వెంకటన్న, మల్దకల్, తిమ్మప్ప, నాగరాజు, శ్రీను యాదవ్, ఆలూర్ రవి, వెంకటేష్, ఈరన్న, శేఖరయ్య తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకు బస్తీ దవాఖానలు : ఎమ్మెల్యే



అయిజ : పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం అయిజ మున్సిపాలిటీ పరిధిలో రూ.13 లక్షలతో నిర్మాణం చేసిన బస్తీ దువాఖానను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఆవరణలో వైకుంఠ రథం, నూతనంగా వాటర్ ట్యాంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేక గతంలో రోడ్డు ప్రమాదం జరిగినా, మేజర్ ఆపరేషన్లకు కర్నూల్, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్సను పొందే వారన్నారు. వీరిలో కొంత మంది మార్గమధ్యలోనే ప్రాణాలను కోల్పోయే దుస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధించుకున్నాకా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకుకోవాలన్నారు. కార్పోరేట్ వైద్యాన్ని పేదలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గుర్తుచేశారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా బస్తీలలో దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఐజలో 30 పడకల ఆసుపత్రి కూడా వాడుకలోకి వస్తుందని, సీఎం కేసీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు సహకారంతో అల్లంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రి కూడా త్వరలో వాడుకలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయం కావాలని చిన్నోనిపల్లి గ్రామస్తుల వినతి



గట్టు : తమకు కనీసం ఆరు లేదా ఏడు నెలలు సమయం ఇస్తే ఆర్ఆర్ సెంటర్లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని ఇక్కడున్న చిన్నోనిపల్లి గ్రామస్తులు తెలిపారు. మంగళవారం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు , డీఎస్పీ రంగారావు, సీ.ఐ ఎస్ఐలు పోలీస్ డిపార్ట్మెంట్ పెద్ద ఎత్తున మండలంలోని చిన్నొనిపల్లి గ్రామానికి చేరుకున్నారు. కానీ ఒక షెడ్డు వేసుకోవాలి అన్న ఐదు ఆరు నెలలు పడే అవకాశం ఉంటుందని, సమయం కావాలని ఆర్డీఓ, ఆఫీసర్లను చిన్నోనిపల్లి ఐదు గ్రామాల భూ నిర్వాసితులు కోరారు. రిజర్వాయర్ పనులు అడ్డుకున్న విషయం తెలుసుకొని అధికారులు గ్రామానికి చేరుకున్నారు. రోజురోజుకు రాత్రి పగలు చేస్తున్న పనులు వేగంగా పెరుగుతున్న కట్టను చూసి గ్రామస్తులు గతంలో రిజర్వాయర్ పనులు మొదలుపెట్టినప్పుడు ఎంతోమంది రైతులను అరెస్టు చేసిన సమయంలో ఆర్డీఓ తమకు ఇచ్చిన హామీలను గుర్తు చేసిన రైతులకు ఆర్డీఓ చెప్పిన విషయం గతంలో మీరు పెట్టిన డిమాండ్ కు మేము పై ఆఫీసర్ల దృష్టికి తీసుకువెళ్లాలని ప్రయత్నం చేశాం కాకపోతే చిన్నోనిపల్లి గ్రామ పెద్దలు ప్రజలు కలెక్టర్ ఆఫీస్ దగ్గరకు వెళ్లి ఒప్పుకున్నందుకే మేము మీ డిమాండ్లను పరిష్కారం చేయలేకపోయామని తెలిపారు. చిన్నోనిపల్లి గ్రామ భూనిర్వాసితులు అధికారులను రైతులను విజ్ఞప్తి చేశారు. గట్టు మండలంలోని నెట్టెంపాడు 101 ప్యాకేజీ కింద నిర్మించినటువంటి రిజర్వాయర్ 18 సంవత్సరాల క్రితం పూర్తి చేసి ఉండుంటే ఇంకా చాలావరకు అసైన్డ్ భూములకు పేద మధ్యతరగతి కుటుంబాలు ప్రజానీకానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు కూడా అసైన్డ్ భూములకు పరిహారం ఇవ్వలేదని, టేకు చెట్లకు కూడా పరిహారం అందని పరిస్థితి కానీ రిజర్వాయర్ పనులు మాత్రం పూర్తి చేస్తున్నారని ఇది ఎంతవరకు కరెక్ట్ అని ప్రజలు వాపోయారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ లో మునిగిపో తున్నా ఇల్లు 251 ఆర్ అండ్ ఆర్ సెంటర్లో 360 ఇండ్లు కట్టించాలన్నారు. మాబాధ అర్థం చేసుకుని ఇంకా చాలామంది పిల్లలకు 18 ఏళ్ల నిండిన యువకులకు 65మందికిపైగా ప్లాట్ రాణి పరిస్థితి గ్రామంలో దాదాపు 4500పైగా ప్రజానీకం ఒక గ్రామం ఒక వర్షం వచ్చిందంటే మూడు వాగుల నీళ్లు ఈ రిజర్వాయర్లు చేరుకుంటాయి అందుకే ఒక సంవత్సరం సమయం కావాలని తెలిపారు. ఒక ఇల్లు ఒక్క రుము కట్టుకోవాలన్న కనీసం 12 లక్షల 50 వేలు దాకా అవుతుందని, అలాంటప్పుడు ఆర్ అండ్ ఆర్ సెంటర్లో చిన్నోనిపల్లి గ్రామం అవస్థలు పడాల్సి వస్తుందని, భూములు కోల్పోయిన మొత్తం 2464ఎకరాల రైతుల దగ్గర తీసుకున్నది గ్రామం మొత్తం ముంపులో పోతుంది సర్వం కోల్పోయిన ప్రజలను, రైతులను ఆదుకోవాలని ఈ రిజర్వాయర్ విషయంలో రైతులకు మన ప్రియతమ నేత టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ సీఎం కాన్స్టెన్సీలో చింతమడకలోని ప్రతి ఇంటికి రూ. 10 లక్షలు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా వట్టెం ప్రాజెక్టు దగ్గర ఇచ్చిన జీవోని మా చిన్నోని పల్లి గ్రామానికి వర్తింపజేసే విధంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ,ఆర్డీవో రాములు పై ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులు కోరారు

కొలతల పేరుతో .. కూలీల కడుపు కొడుతున్న ప్రభుత్వం



నారాయణపేట టౌన్ : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కొలత పేరుతో కూలీల కడుపు కొడుతున్న ప్రభుత్వమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్నారు. మంగళవారం దామరగిద్ద మండలం నరసాపూర్ గ్రామంలో చెరువులో ఒండ్రు మట్టి పని చేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజుకు రూ.100రూపాయలకు మించి కూలి పడటం లేదని కూలీలు వాపోయినట్లు తెలిపారు. పని ప్రదేశాలలో కూర్చోవడానికి నీడ లేక కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే నీడ ఏర్పాట్లు చేయాలని, వేసవికాలంలో వడదెబ్బకు గురై కూలీలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో ప్రథమ చికిత్స సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి నరసి ంహ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నర్సింలు, హుస్సేన్ అప్ప, పకీ రప్ప, పెద్ద నరసింహులు, శివ, లక్ష్మి, వసంతమ్మ శాంతమ్మ పాల్గొన్నారు.

ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి



నారాయణపేట టౌన్ : దామరగిద్ద మండల పరిధిలోని అన్నాసాగర్, నర్సాపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, నరసింహ సందర్శించారు. రైతులతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కొనుగోలు సెంటర్లలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ చేయాలని కోరారు. వరి కొనుగోలు కేంద్రాల దగ్గర కనీస వసతులు నీడ, నీళ్లు లేవని అన్నారు. తాలు పేరుతో తరుగు తీస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను విసిగించకూడదని ప్రభుత్వం మిల్లర్లకు హెచ్చరించాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్ రెడ్డి పరుశురాం, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు..

ఉండవల్లి : ప్రకృతి సంపదను నాశనం చేస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాల కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వడ్డేపల్లి జెడ్పీటసీ కాస్‌పోగు రాజు మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఉన్నత అధికారులను కలిసి వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామంలో సర్వే నంబరు 388 లో గట్టును నేషనల్ హైవే నిర్మాణానికి కోసం మెగా ఇంజినీరింగ్ కంపెనీ వారు ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొ న్నారు. ప్రభుత్వానికిరావాల్సిన ఆదాయం రాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతగల ప్రజాప్రతినిధులు వెళ్లిన విస్మరిస్తున్నట్లు తమపై తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులు గురిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకొని పనులు చేపట్టాలని సూ చించారు. అలాగే బుడమర్సు గ్రామంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తు న్నారని గట్టును కూడా తవ్వేస్తున్నారని తెలిపారు. ఇలాంటివాటిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల పనితీరుపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు.

తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు : కౌన్సిలర్

ధరూరు : ప్రస్తుతం వేసవి దృష్ట్యా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా తగు చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ బంగి ప్రియాంకసుదర్శన్ మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.గంజిపేటలోని "బి. బి.ఫాతిమా దర్గా నుంచి చెనుగొని పల్లె రోడ్ నూతన కాలనీ వరకు మిగతా పెండింగ్లో ఉన్న మిషన్ భగీరథ పనులను మంగళవారం ప్రారంభించారు. గంజిపేట 15వ వార్డులో ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీటిని అందించాలనే లక్ష్యంతో పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, కార్మికులు వార్డ్ ప్రజలు,లైమ్ మాన్‌లు పాల్గొన్నారు.